# నైపుణ్యంతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాట

- **మహిళలకు అండగ ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఆదిల్**
- **150 మందికి బ్యూటీషియన్ సర్టిఫికెట్లు..**
- **200 మందికి కుట్టు మిషన్ల పంపిణీ**









**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి)**

మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫర్ సోషల్ చేంజ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పేర్కొన్నారు.

మహిళా సాధికారత, స్కిల్ డెవలప్‌మెంట్, స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. కొత్తగూడెం క్లబ్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో మూడు నెలల ఉచిత బ్యూటీషియన్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన 150 మంది శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. శిక్షణతో పాటు ఉపాధి సాధనకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఫౌండేషన్ చేయూతనందించడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.

### శిక్షణతో పాటు ఉపాధికి చేయూత

కేవలం శిక్షణ ఇచ్చి వదిలేయకుండా, నైపుణ్యాన్ని ఆదాయ మార్గంగా మార్చుకునేందుకు అవసరమైన సహకారం అందించడం ద్వారా ఏఎండిఆర్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతను చాటుకుంటోందని అతిథులు పేర్కొన్నారు. బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన మహిళలు ఇంటి వద్దే సేవలు అందించడంతో పాటు బ్యూటీ పార్లర్లలో ఉపాధి పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించడం వల్ల స్వయం ఉపాధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

### ఆదిల్‌పై ప్రశంసల వర్షం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఆదిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలకు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు వారికి స్వయం ఉపాధి సాధనాలను అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. మహిళలకు నైపుణ్యం అందించడం అంటే ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, సమాజంలో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమని వారు పేర్కొన్నారు. ఏఎండిఆర్ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్ చౌహన్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, కార్పొరేటర్లు సుగుణ, భవిత, డాక్టర్ స్వప్న, డాక్టర్ బిఎస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఖమ్మం కాంగ్రెస్ యువ నాయకురాలు షహెల జావిద్, సర్పంచ్ అజ్మీరా లైలా, కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచందర్ రావు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ మొయినుద్దీన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ అల్లాడి నర్సింహారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, శిక్షణార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











